# కంట్రాక్టర్ల రాజ్యంలో గుమాస్తాల యుగంధర ప్రజ్ఞకు మచ్చుతునక !

"గుమాస్తాగారూ, గుమాస్తాగారూ"

"ఆఁ - యెవరండీ ?"

"నేనూ - తూముల నరసయ్యని తల్లీ - గుమాస్తాగారు యింకా లేవలేదాండీ -?"

"లేచారు, పూజ చేసుకుంటున్నారు. అరుగు మీద కూచోండి వస్తారు."

"అలాగే నమ్మా ! కూచుంటాను."

"......................"

'అదిగో గంట గణగణా వినపడుతోంది. పూజ అయిపోయిందన్న మాట, హారతి యిస్తున్నారనుకుంటాను. ఏడు కొండలవాడా! ఈ రోజు నువ్వే కాపాడాలి తండ్రీ! ఆపదనుంచి గట్టెక్కించు స్వామీ! నీ దర్శనం చేసుకుంటాను. తల నీలాలు ఇచ్చుకుంటాను. ఈ ఒక్కసారికి కాపాడు తండ్రీ!'

"ఏం నరసయ్యా! కబురందిందా ఏంటి తెల్లవారకండా పరిగెత్తుకొచ్చేశావ్?"

"కబురంగటమేమిటి మహానుభావా! రాత్రి బంటా సుబ్బడు వచ్చి ఆ ముక్క చెప్పిన దగ్గర్నించీ యిహ నిద్ర పడితేనా? నిద్రమంచంమీదనించి సరాసరి లేచి వచ్చేశానంతే. స్నానమున్నా చెయ్యలేదు."

"అంత కంగారెందుకయ్యా! ఆయన గారు ప్రోగ్రాం ప్రకారం పదింటికల్లా మన వర్కుమీదకి వచ్చేసి—"

"పదింటికే వస్తాడో. పదకొండింటికే వస్తాడో -? ఈ రోజు మొత్తంమీద ఎప్పుడు వచ్చినా మన పని ఖాళీయేగా-!"

"అది సరేలే - అదిగో - ముందు ఆ కాఫీ తీసుకో."

"అలా కింద పెట్టమ్మా! నేను తీసుకుంటాను."

"అదికాదు నరసయ్యా! మరీ అన్నింటిలోనూ అడ్డంగా మిగిలిపోవాలనుకుంటే ఎలాగయ్యా? మొదటి కల్వర్టు కట్టేటప్పుడే చెప్పాను నేను. సరే దేవుడు మన పక్షాన వున్నాడూ. ఎవడూ చెకింగుకి రాలేదూ. అయిపోయింది. ఈ రెండోది కట్టేటప్పుడయినా కాస్త ఎస్టిమేషన్కి కుడీ యెడమగా పోవద్దూ?"

"ఆయ- అన్నీ తమరు చెప్పినట్టే నడిపిస్తున్నాను గదండీ."

"ఏం నడిపిస్తున్నావ్ నా తలకాయా? నేనేమో ఒకటీ ఆరువేసి కట్టించవయ్యా అంటే నువ్వేమో ఒకటీ ఎనిమిదివేసి కట్టమన్నావుట. వాడు- ఆ బంటా సుబ్బడేమో ఒకటీ పదివేసి కడుతున్నాడు. వర్కు సగంలో వుంది. ఇప్పుడు క్వాలిటీ ఇంజనీరు వస్తున్నాడు. అంతా ఇసకపర్ర. ఎలాగ—? ఏమిటి చెయ్యటమిప్పుడు—? బొత్తిగా కాలూ చెయ్యీ ఆడకండావుంది."

"అయ్యా గుమాస్తాగారూ! తమరే ఇలా బేజారయిపోతే యిక నా మాటేమిటి చెప్పండీ? యేదో బుద్ధి గడ్డి తిని కక్కుర్తి పడ్డాను. ఇప్పుడు వెనకటిదంతా తవ్వుకొని ఏమిటి ప్రయోజనం చెప్పండి? ఈ గండం గడిచి బయటపడే ఉపాయమేదయినా ఆలోచించండి స్వామీ!"

"ఏమిటి ఉపాయమాలోచించేది- నా తలకాయా. నీ తలకాయాని పీకలమీదికి తీసుకొచ్చి?"

"కోప్పడకండి గుమాస్తాగారూ! ఇదిగో ఈ చుట్ట కాల్చండి ముందు. తరవాత చూసుకుందాం. కరిణీకంలో తమ తాతగారు మహా మహా కలక్టర్లనే పట్లు కొట్టించారుట. ఆ వంశంలో పుట్టారు తమరు. కరిణీకం బుర్ర. కొంచెం ఆలోచిస్తే ఏదో ఒక ఉపాయం తట్టకపోదు. ఇదిగో అగ్గిపెట్టె."

"ఏమీ లాభం లేదయ్యా! ఏదో రకంగా మసిబూసి మారేడుకాయ చేద్దామంటే ఒక్క రోజయినా టయిము లేకపోయె."

"ఒక రోజు టయిమే వుంటే యిక తమరు చెప్పాలా? ఇంకో రెండు బంటా అని ఎగస్ట్రా పట్టుకొచ్చి మొత్తం వర్కు నిమిషాలమీద పూర్తి చేయించేయక పోయానా? ఇక ఆ తరవాత క్వాలిటీ ఇంజనీరుగాదు పరమేశ్వరుడే వచ్చినా యేం వేసి కట్టామో, ఎలాచేసి కట్టామో కనుక్కోగలడా? ఆ మాత్రం టైమ్ లేకపోబట్టేగా ఈ తిట్లూ, ఈ తిప్పలూను."

"ఏమోనయ్యా! యెలా గడుస్తుందో నాకసలు ఏమీ పాలుపోకండా వుంది."

"అలాగంటే యెలా గుమాస్తాగారూ! అసలింతకీ ఈ వచ్చే మహానుభావుడు ఎవరూ? ఏ కులంవాడూ? ఏ ప్రాంతంవాడూ? ఇవ్వేమయినా ఆరా తీశారా?"

"ఏమోనయ్యా! ఎవడికి తెలుసుండీ? ప్రథమ దఫాగా తగుల్తున్నాడు నాకు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌ట. కుర్రగాడుట."

"ఓ-హో- అలాగ్గా- మరయితే— కుర్రగాడయిన పక్షంలో- పోనీ- మనం— బంగ్లాలో యేమయ్యా యేర్పాట్లుచేద్దామా నరదాగా- మన రంగి కూతురుందిగా చంద్రి!"


"ఇదిగో నరసయ్యా! నీ బుద్ధి యెప్పుడూ పెడదారినే పోతుందేమయ్యా ?"

"ఏంచెయ్యమంటారు స్వామీ! ఆపదలు-ఆపదలు అలా ఆలోచింపజేశాయ్."



# భీతి

బీయార్



"చాల్చాలెల్లే సంతోషించాం. తెలివాని తెలివి. ఆ వచ్చేవాడు నిప్పులాంటి మనిషిట. మన పప్పులేమీ ఉడకవు. నిన్న సూపర్వైజరు ఆఫీసులో అందరూ అదే మాట చెప్పారు. చాలా జాగ్రత్తగా వుండండని."

"అయి బాబు- మరీ అంత నిప్పయితే యెలాగండీ!"

"అంతేకాదు. ఇది విన్నావో. లేదో- జీపులో కూచుని అలా అలా కళ్ళతో చూసి చెప్పేస్తాడుట యే పాళ్ళు వేసి కట్టిందీ. యెలా కట్టిందీని! తెలివికి తెలివీ వుందిట. నిజాయితీకి నిజాయితీ వుందిట. ఏమాత్రం తేడా కనిపించినా పడగొట్టించేసి మళ్ళీ కట్టిస్తున్నాడుట దగ్గరవుండి మరీను! మొన్న లక్కవరం డివిజనులో రెండు తూములకి అలా చేశాడుట."

"అమ్మ నాయనో- వీడెక్కడ దాపురించాడండీ మన ప్రాణానికీ?"

"ఆ(.... మరేమిటనుకున్నావ్?"

"ఇదిగో గుమాస్తాగారూ!.... ఇవి చేతులుకావు. కాళ్ళు. ఏదో ఉపాయం ఆలోచించండి. బాబ్బాబు లేకపోతే నలభైకి పడిపోతాను - పిల్లలుగలవాణ్ణి."

"ఎంతసేపూ నన్ను కాపాడండి. నన్ను కాపాడండి అంటావేగానీ నా గోడ వేమీ పట్టించుకోవేమయ్యా?"

"మీకేమి టిబ్బందండీ?"

"ఏమిటా? డిపార్టుమెంటు మనిషివి. నువ్వు దగ్గరుండీ యిలా ఎందుకు చెయ్యనిస్తున్నావూ? ఉద్యోగంలోనుంచి తీసేశా నవతలకిపో అంటాడు."

"ఆ( మీరు మరీ భయపడతారండీ ఇంత సర్వీసుంది. రేపో, మాపో రిటయిరవుతున్నారు. మిమ్మల్ని తీసేస్తాడా ఉద్యోగంలోనుంచి?"

"ఏమో ఏం చెప్పగలం? తీసేస్తే తీసెయ్యనూ వచ్చు- చెయ్యగలిగిందేముందిటా తీసేస్తే?"

"అంత తేలిగ్గా తీసెయ్యర్లెండీ! ఒకవేళ- తీసేస్తే- పీడాపోయె- శుభ్రంగా నాతోపాటు కంట్రాక్టులు చేసుకుందురుగాని ఈ అనుభవంతో—"

"బావుందయ్యా బాబూ! చాలా బాగా వుంది. వెనకటికీ యెవడో సీపోటిగాడే- నీ పెళ్ళి యేదోలాగా వుందిగానీ నా పెళ్ళికి వచ్చి కాగడాపట్టూ— అన్నాట్ట. అలా వుంది నాయనా నువ్వు చెప్పేది."

"అయ్య బాబయ్య బాబూ. ఏదో పొరపాటయిపోయింది క్షమించాలి స్వామీ క్షమించాలి. నోరు జారాను. లెంపలు వేసుకుంటున్నానుగా."

"చాల్చాలెల్లే."

"అయ్యా గుమాస్తాగారూ! ఏమీ అనుకోకుండా తమరు ఇదిగో ఈ రెండు వేలూ ఉంచండి. ఉంచండి తమ దగ్గర."

"ఏమిటీ కథా పొద్దుటే అంత డబ్బుతో వచ్చావ్?"

"క్వాలిటీవాళ్లు చెకింగుకి వస్తున్నారు కదా. యేమో యెటుపోయియెటువస్తుందో ఆ నిమషంలో అద్దాఅంటే యెక్కడ్నించి వస్తుందీ. పైగా అనవసరమయిన అల్లరి అవుతుంది. అని జెప్పి అన్నింటికీ సిద్ధపడే వచ్చాను."

"అయితే యికనేం? మొత్తం వుంచూ. నీ అదృష్టం బాగుండి ఆయనగారేమయినా మెత్తబడితే ఉపయోగిద్దాగాని. నా కెందుకూ మధ్యలో యీ రెండు వేలూనూ?"

"అల్లా కాదులెండి. వుంచండి తమ దగ్గర చెబుతాను."

"అబ్బెబ్బె నాకెందుకయ్యా? నాకక్కర్రేదు. నేనిలా తీసుకోవటం యెరుగుదువా యెప్పుడయినా?"

"లేదులెండి వుంచండి చెబుతాను. మొదటి తూము పూర్తి అవగానే ఇద్దామనుకున్నాను. అప్పుడేదో యిబ్బంది వచ్చింది. సరేలే- రెండోది కూడా పూర్తి అయ్యాక మొత్తం ముట్ట చెబుదామనుకున్నాను. అంతలోకీ ఈ అవాంతరం వచ్చింది. ఏదో మనలో మనం సర్దుకోవాలిగానీ—"

"అబ్బెబ్బె— నాకసలేమీ వద్దంటే వద్దు తీసేసుకో ముందు"

"ఆలస్యమయిన మాట నిజమేనండీ— మరీ తమరు అంతగా కోప్పడితే నేను బతకలేను. ఇప్పటికయినా నేను ఇద్దామనుకున్న దాంట్లో సగమే ఇవ్వగలిగాను.

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకాపెన్స్ & బాల్ పెన్సు
REGD. No. 143646
అశోకా పాళీలు లాంగ్ లైఫ్ పాయింట్లతో తయారుచేయబడుచున్నవి.
అశోకాపెన్ వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)

ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలనైనావరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. ఆటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.
Address
GAUTAM CHIKITSALAYA (S-DD)
(P.O.) KATRI SARAI (GAYA)

చెవుడుకు చికిత్స
చెవినుంచి చీము కారడం, చెవిలో పెద్ద ధ్వని రావడం, చెవుడు లేదా చెవికి సంబంధించిన ఏదేని అనారోగ్యము పూర్తిగా నయము చేయబడును. ధర రు. 20/-పూర్తి కోర్సు రు. 50/-లు ఉపయోగపడనట్లు ఋజువైతే సొమ్ము వాపసు.
JANTA AUSDHALAYA (R 2)
P.O. LALBIGHA (GAYA)

దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!

దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొందలేనివారు, హెర్నియా, చర్మవ్యాధులకు పోష్టుద్వారా రిజిస్ట్రీ బిజము(బుద్ధ).
మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసమునకు ఆపరేషన్ లేకుండ రండి.
డా॥ దేవర,
5/1 బ్రాడీపేట, గుంటూరు-2
బ్రాంచీలు: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17. మార్వాడిగుడివద్ద తెనాలి. ఫోన్ 551


ఏదో ఈ గండంనించి గటెక్కించండి. మొత్తం ముట్టజెబుతాను పువ్వుల్లో పెటి-ఇప్పటికి ఇది వుంచండిమరి కాదనకండి."

"ఏం సగమో ఏం వుంచటాలో- ఈ గండం గడిచేదెలాగా-నాకసలు ఏమీ తోచకుండా వుంటేనూ."

"బయలుదేరండి ముందు. లాల్చీ వేసుకోండి. ఇది లోపల పెట్టేరండి."

"నన్ను మరి యిబ్బందిపెట్టేస్తున్నావయ్యా?"

"అయ- తప్పదండి మరి. నాబోటిగాడికోసం ఒక్కొక్కప్పుడు యిబ్బందీపడాలండీ బయల్దేరండిక."

"ముందు మనం బంగ్లాకి వెళ్ళాలయ్యా!"

"అలాగే వెడదాం బయల్దేరండి."

"ఆయనగారికి ఇక్కడ- ఇవ్వాళ మధ్యాహ్నం భోజనం— మనమే ఏర్పాటు చెయ్యాలి."

"అలాగేచేద్దాం తప్పకుండాను. రోట్లో తల దూర్చాక యిక రోకలిపోటుకి దడుస్తామా? అన్నింటికీ ఆ దేవుడే వున్నాడు. పదండి గుమాస్తాగారూ! పదండి. కాస్త బుర్రని పనిచేయించండి స్వామీ! యేదో ఒకదారి దొరక్కపోదూ."

"ఏం దారీ! ఒకటే దారి. గోదారి! అంతే యిక మొండి చొరవే నువ్వు చెప్పినట్టు. అన్నింటికీ ఆ దేవుడే వున్నాడు పద పద."

* * *

"ఒరేయ్ వెంకటాచలం! వెంకటాచలం!"

"........................"

"ఎన్నిసార్లు చెప్పూ యెన్నిరకాల భయపెట్టూ- వీడు ఒక్కక్షణం వుండడయ్యా ఈ బంగ్లాలోనూ. వీడి ఉద్యోగం చూస్తే నేమోవాచ్ మేనూ. ఒరేయ్ వెంకటాచలం."

"...................."

"వీడు యేం తాగి యెక్కడ పడుకున్నాడో గుమాస్తాగారూ!"

"ఖర్మయ్యా ఖర్మ. నా మంచితనం అందరికీ లోకువయిపోయింది. వీడి సంపాదనకి సాయం తాగుడొకటి. దానికి డబ్బులు కావాలిగదా! అందుకని ఊళ్ళో వాళ్ళందరికీ ఈ బంగ్లాని పేకాట క్లబ్బు చేసేడు. ఊళ్ళోకి ఎవరయినా ఆఫీసరు వస్తున్నాడూ అంటే చాలు విజంగా దడిపి ఛస్తున్నాననుకోవయ్యా వీణ్ణి గురించి. పోట గొట్టటం యెందుకులే యెందుకులే అని ఊరుకుంటోంటే బాగా అలుసయిపోయింది వీడికి. ఒరేయ్ దరిద్రుడా వెంకటాచలం- ఎక్కడ చచ్చావురా?"

"ఒచ్చేనయ్యగారూ, ఒచ్చేనొచ్చేను."

"చెముదేమన్నా వచ్చిందేమిట్రా ఈమధ్య నీకూ?"

"లేదయ్యగారూ! పనిలోవున్నాను. సేతులు గడుక్కురావాలి గదాండీ- దండాలయ్యగారూ దండాలు కంట్రాట్టరుగారూ"

"దండాలకేంగానీ—ఇదిగో చూడూ— ఇవ్వాళ క్వాలిటీ యింజనీరుగారు యిక్కడ కేంపు వేస్తున్నాడు. ఒకటి రెండు గంటల్లో వచ్చేస్తాడు. గదులన్నీ శుభ్రంగా వూడ్చి కుర్చీలూ సోఫాలూ అన్నీ శుభ్రంగా దులిపి నీటుగా వుంచు. నరసయ్యగారూ! వీడికేమన్నా అయిదో పదో యివ్వండి. పూటకూళ్ళ సీతమ్మ యింటినించి కేరేజీ తెప్పించి సిద్ధంగా వుంచుతాడు."

"ఇదిగోరా! యీ పదీ వుంచు నీ దగ్గర కేరేజ్ తెప్పించు. స్పెషల్ భోజనం చెప్పు. వడ్డన చెయ్యటానికి నువ్వు వద్దు దరిద్రుడా! చంద్రిని రమ్మను. తెలిసిందా? మట్టిబుర్ర సన్నాసీ?"

"అలాగే నండయ్యా! మరీ, ఉడుకు నీళ్ళెట్టద్దాండీ?"

"పెట్టకపోతే యెలాగా?"

"అయితే మరి పుల్లలకీ-"

"ఆయనగారిచ్చిన దాంట్లో యేడవ్వోయ్! అయ్యగారు వెళ్ళాక చూసుకుందామూ."

"సిత్తం సిత్తం."

"ఎక్కడికీపోకా యిక్కడే వుండు నువ్వు. ఆయనగారు కారులోనే వస్తాడో, జీపులోనే వస్తాడో! మామగారు ఈమధ్యనే కొనిచ్చాట్ట కొత్తకారు. దాంట్లోనే వస్తే గనక, రాగానే కడగమంటాడు. తెలిసిందా! సిద్ధంగా వుండు"

"ఆయ ఆయ- అలాగేనండి! కాల్చిపెట్టిన తారుడబ్బా లున్నాయిగదాండీ. నాలుగు డబ్బాల్తో నీళ్ళుగాచి వుంచుతానండి."

"నాలుగు డబ్బాల్తో యెందుకురా వేణ్ణీళ్ళు? యెన్నని పోసుకుంటాడూ? యిదేమన్నా పురిటిస్నానమా యేంటి ఖర్మ?"

"అది గాదయ్యగారూ! కొత్తకారు అంటున్నారుగదా యిక్కడికొచ్చాక దాన్నిగూడా ఉడుకునీళ్ళతో కడగమంటే అప్పటికప్పుడు నేనేం జెయ్యనూ? అందుకనీ ముందుసూపుగా—"

"యేడిశావులేరా సన్నాసానీ! అందరికీ ముందు చూపే- నా కొక్కడికే లేకపోయింది. యెలాగోలాగా యేడువుగానీ జాగర్తగామాత్రం వుండు. డబ్బులు చేతుల్లో వద్దాయిగదా అని మందూ గిందూ

యేం మిణుక్కు. ఉద్యోగం ఊడిపో తుంది. పెదయ్యగారు వచ్చేది. యెవరను కుంటున్నావో యేమో! తెలిసిందా? జాగరగా వుండు."

"అల్లాగే నండయ్యగారూ! అన్ని యేర్పాట్లూ నే సేత్తాగదండీ, తమరెల్లిరాండి పనికాడికి."

"ఒరేయ్ నాయనా వెంకటాచలం! ఇందాకటినించీ యేమిట్రా యీ కంపూ? భరించలేక ఛస్తున్నాం. ముక్కులు బద్ధలయిపోతున్నాయ్."

"కంపేఁవుందయ్యగారూ?"

"కంపుగాదురా, సుగంధం. దరిద్రుడానీ. బంగా వెనక్కాల యేమయినా చచ్చిందేమో చూడు"

"ఆయ— సూతానండి తమరెల్లిరండి"

"ఒరేయ్! వాళ్లెవర్రా, ఆ కంచిదగ్గర కర్రలేసుకు తిరుగుతున్నారూ?"

"ఆళ్ళండీ- ఆళ్ళు ...."

"ఎవర్రా? నీళ్లు నములుత్తావేంటి సన్నాసీ చెప్పూ."

"ఆళ్ళాండీ, ఆళ్ళు-గొర్రెలోళ్ళండి."

"ఇక్కడెందుకున్నారూ?"

"రేపు ఆదివారం గదండీ! తాడేపల్లి గూడెం సంతకి గొర్రెల్ని తోలకెత్తన్నారు. ఇక్కడికి వచ్చేతప్పటికి పొద్దు గూకిపోయింది. దానికితోడు నాలుగో అయిదో గొర్రెలు యీని పిల్లల్నెట్టినాయంట. మరీ యిదిగా బతిమాలుకుంటేనూ సరే ఈ మాపటికేదో ఈ బంగ్లా యెనక్కాల యేడవండన్నానయ్యగారూ!"

"అవున్రా! నీ సొంతమయి పోయిందీ బంగ్లా. ఆఫీసర్లుండవలసిన బంగ్లాలో చివరికి గొర్రెల్ని పెటావన్నమాట".

"మన్నించాలయ్యగారూ! ఆ రేత్రి పూట తమర్ని నిద్దర్లేపటం ఎందుకులే అనీ"

"అందరి కందరేరా దాపురించారు నా ప్రాణానికి! నీ కేవడయినా, ఏదయినా మాంచి పెద్ద ఉదోగంయిస్తే బాగుండున్నా బతికిపోదువూ!"

"ఆయ— సిత్తఁవండీ!"

"సిత్తమేమిట్రా సితం? యింతకీ వాళ్ళని పొమ్మంటావా, లేదా?"

"అట్టా యెందుకండీ? ఆళ్ళు యిప్పుడంటే యిప్పుడే యెల్లిపోతారండి! మళ్లీ పొద్దుగూకేసరికి తాడేపల్లిగూడెం సేరిపోవాలిగదాండీ! మనం వుండమన్నా వుండరండి- యిదిగో యేవయ్యోయ్ గొర్రిలాయనా! అయ్యగారు కోప్పడతన్నారు. యెల్లిపోండి మీరింక, పెద్దయ్యగారు కూడా వత్తన్నారంట ఊఁ ఊఁ బయల్దేరండిక బేగా!"


జేనీ ధ్యేయం కృష్ణచైతన్యని చంపటం. అతని ధ్యేయం ఆమె గుండెల్లో ప్రేమని గుబాళింప చేయటం. వీరిరువురి రాగద్వేషాల రసమయ చిత్రణ-

యద్దనపూడి సులోచనారాణి

నవ్యనవల

అగ్నిపూలు

వెల: రూ. 10

MSCO క్రౌన్ సీరీస్‌లో తొలిసారిగా, జులై 15 వ తేదీకి వెలువడుతోంది!

అన్ని పుస్తకాల షాపుల్లోనూ దొరుకుతుంది. పోస్టులో తెప్పించుకోదలుచుకుంటే 9 రూ.లు M.O పంపండి. 1 రూపాయికి వి.పి. పెట్టి పంపుతాము!

ప్రతులకు:

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

3237, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ - 500003



"వనితా జ్యోతి" చదవండి!



మయూర మందహాస రంజాన్ పండుగ ప్రత్యేక రకాలు

VIMAL A RELIANCE PRODUCT

నాణ్యతగల విమల్‌వారి వరస్టెడ్ 100% పాలిస్టరు సూటింగ్స్, షర్టింగ్స్, శారీస్ మరియు డ్రస్ మెటీరియల్స్ ఖరీదుచేసి, మిల్లువారు నిర్ణయించిన బిల్లు అమౌంటుపై ఆకర్షణీయమైన బహుమతులను ఉచితముగా పొందండి.

విమల్ షో రూం, 'ఆరాధన',

కొత్తగూడెం.



తెల్ల మచ్చల వైద్యం

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగుల నుండి ప్రశంసలు అందినవి. అది అంత ప్రశంసలు పొందరాదో కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చం యొక్క రంగు మారిపోవటం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అది ఎంత బాగా పనిచేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ పేరు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెందిఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈ వైద్యంకోసం ముందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్. వైద్యాచార్య, సెక్సు స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రాష్ట్రాస్ క్లినిక్
బి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700, 1010.

SUVARNA

శుభవార్త

డాక్టర్లకు సాధ్యముకాక వదిలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బలహీనులను బలవంతులుగను చేయబడుదురు. మధుమేహము, రక్తపుపోటు, ఉబ్బు, కొల్లి, క్యాన్సరు సంతానంలేని వారు కూడా శ్రీ యోగిగారి కాయ కల్ప చికిత్సవలన సంపూర్ణ ఫలితము పొందగలరు. ఈ చికిత్స వలన దేహములోని అన్నివ్యాధులు తొలగి పోవుటయేగాక నూతన యవ్వనము కలుగును. వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు. 4-00లు యం.ఓ. పంప వలయును.

మేనేజర్,
శ్రీ యోగాశ్రమ్,
పెదవాల్తేరు P.O.,
విశాఖపట్టణము-17.

"నరసయ్యగారూ ! యెక్కండిక సైకిలు. జాగర్తరోరేయ్ వెంకటాచలం జాగర్తా !"

"ముందు మీరెక్కండి సైకిలు, గుమాస్తాగారూ !"

"బాగుందయ్యా ! మీరెక్కండంటే మీరెక్కండి. యిదేదో వియ్యపురాళ్ళ కథలాగా వుంది– రా–రా–రా-"

"జాగర్తగా తొక్కండి గుమాస్తాగారూ అదిగో గొర్రెపిల్ల లేడికూనలాగా చెంగు చెంగున గెంతుతోంది. మీకేసే వస్తోంది. సైకిలుకింద పడుతుందేమో– జాగర– జాగర్త– అయ్యో– అయ్యో– పడేపోయిందీ."

"నరసయ్యా ! నీ నోట్లో శనిగాడున్నాడయ్యా ! యింకానయం. యిది సైకిలు గాబట్టి సరిపోయింది. యే లారీయో, బస్సో అయితేనా యీపాటికి పచ్చడయి పోయుండేది."

"ఇది పచ్చడవ్వటంమాట దేవుడెరుగ్గానీ ముందీ గొర్రెలవాళ్ళ చేతుల్లో ఆ డ్రైవరు పచ్చడయిపోయుండేవాడు."

"అంతగా కొడతారేంటయ్యా వీళ్ళు?"

"కొడతారా? నెమ్మదిగా అడుగుతారేంటి? పులుసులోకి ఎముక లేకుండా చావబాది వదిలిపెడతారు, వీళ్ళకి తిక్క రేగిందంటేనా?"

"అలాగేం? నాకు తెలీదుసుమా! సరేగానీ ఈ వెంకటాచలంగాడు వీళ్ళ దగ్గర ఏమాత్రమో పడికేసి వుంటాడు. వీడు వాళ్ళని ఆయన వచ్చేలోపులో పంపిస్తాడనే నమ్మకం కుదరటంలేదయ్యా నాకూ. ఉండు చెబుతాను. నేనే వెళ్ళి వాళ్ళని కాస్త గదమాయించి వస్తాను, లేకపోతే పరువు దక్కేటట్టు లేదు. నువ్వు యిక్కడే వుండు యిప్పుడే వచ్చేస్తాను."

* * *

"గదమాయిస్తానంటూ వెళ్ళి గుసగుసలాడి వస్తున్నారేంటీ ? బెదిరిపోయారా ?"

"అవును మరి, భయపెట్టావుగా ?"

"సరేలెండి, పరాచికాలు తరవాత. యిప్పటికే ఆలస్యమయిపోయింది. యిక బయల్దేర్దామా ?"

"అయిన ఆలస్యం యెలాగా అయింది గానీ నరసయ్యా ఈ సైకిళ్ళు యిక్కడే పడేసి - క్వారీ లారీ వచ్చే టయిమయింది గా-అదెక్కి పోదాం."

"సరాసరి వర్కు దగ్గరే దిగుదామండీ ?"

"ఊఁ- వర్కు దగ్గరే దిగి రెండు మూడు ఫరాంగులు ముందుకిపోదాం. అక్కడ ఆ టర్నింగుంది చూశావా? అధి దాటి ఆరో నెంబరు ఫర్లాంగు రాయి దగ్గర చింత చెట్టుకింద కూచుందాం. ఎదురు సన్నాహం చెప్పాలిగా అయ్యగారికీ "

"ఆయ– అలాగేనండీ. తమరెలాగంటే అలాగే"

* * *

"గుమాస్తాగారూ ! అటు చూడండి— చిన్నకారేదో వస్తోంది."

"అవునయ్యో ! కొత్త కారులాగానే వుంది. ఇదే అయ్యుంటుందయ్యా మన మొగుడిది !"

"తళతళలాడిపోతోందండీ ! టాపుకి ఎరుపూ ఇంజనుకి తెలుపూ- అబ్బ అబ్బ యిన్ని రంగులు వేయించాడేమిటండీ !"

"మాంచికళ్నేత చీరలాగావుందికదూ!"

"ఆఁ- ఆఁ- ఇంకిప్పుడు మన పని కళ్నేతే ?"

"స్లో చేస్తున్నాడయ్యో ! ఇదే నయ్యుంటుంది."

"అడిగో వెనక సీట్లో పెళ్ళికొడుకులాగా మన సూపర్వైజరూ– ఆపాడు. దా దా."

"నమస్కారమండీ !"

"నమస్కారమండీ !"

"మీరూ ...."

"నేనిక్కడ రోడ్డు గుమాస్తానండి !"

"ఓహో రామ్మూర్తివా ?"

"ఆయ-ఈయనగారు మన కంట్రాక్టరుగారండి-నమస్కారమండి సూపర్వైజరుగారూ–!"

"మీ పేరేమిటండి కంట్రాక్టరుగారూ?"

"అయ్యా ! తూముల నరసయ్యండి!"

"ఇంటి పేరేమిటన్నారూ ?"

"అయ్యా ! 'తూముల' అండి !"

"అసలదేనా లేకపోతే ఈ కంట్రాక్టుల్లోకి వచ్చాక ....?"

"ఆయ–ఆయ– అసలు మా యింటి పేరు 'చావ' అండి ! ఈ తూముల కంట్రాక్టులు తీసుకోవటం మొదలుపెట్టాక యిక అదే యింటిపేరయిపోయిందండీ !"

"ఆఁ–ఆఁ– అదే అనుకున్నానులెండి- మీరుకూడా యెక్కండి కారు, వర్కు దగ్గరికి పోదాం."

"ఆయ - ఆయ - వెడదామండి - వెడదాం - గుమాస్తాగారూ !"

"ఒకరు ముందు సీట్లో కూచోండి, ఒకరు వెనకసీట్లో కూచోండి."

"ఆయ- ఆయ- నేను ముందుసీట్లో కూచుంటానండి ! అటొస్తున్నానండి !"

"ఆఁ- అదీ-డోరు గట్టిగా వెయ్యండి!"

"ఆయ - ఆయ - తమరు కొత్తగా వచ్చారని తెలిసీ దర్శనం చేసుకుందామనుకున్నానండి వచ్చి - అంతలోనే తమరు యిలా మా వర్కుమీదకి దయచేశారు— చాలా సంతోషమండీ. అయ్యాయేదోయిలా చిన్న చిన్న కంట్రాక్టులు చేసుకుంటూ, తమవంటివారి దయవల్లా, యేదో ఉడతా

## మల్లెపందిరి

### పరీక్ష

బంగారాన్ని నాలుగు రకాల పరీక్షిస్తారు- గీటుపెట్టి చూడడం, తెగగొట్టడం, కాల్చడం, సుత్తితో అణగ్గొట్టి చూడడం. అలాగే మనిషిని కూడా నాలుగు రకాల పరీక్షించి విలువ కడతారు. చదువు, నడవడి, గుణం, చేసేపన్లు.

యథా చతుర్భిః కనకం పరీక్ష్యతే
నిఘర్షణాచ్ఛేదన తాప తాడనైః॥
తథా చతుర్భిః పురుషః పరీక్ష్యతే
శ్రుతేన, శీలేన, గుణేన, కర్మణా॥

—సౌభరి

భక్తిగా యిలా బతుకుతున్నానండి!"

"చిన్న చిన్నవేమీ పెద్ద పెద్దవే చేస్తున్నారుగా!"

"ఆయ-ఆయ- యేదో తమవంటి పెద్దల దయవల్లా— సూపర్వైజరుగారూ— గుమాస్తాగారూ— వీరి ఆశీర్వచనంవల్లా— అయ్యా యేదో యిలా కాలక్షేపం చేస్తున్నానండి."

"మంచిది అభివృద్ధిలోకి రావాలి మీరు"

"ఆయ - ఆయ – తమరి దయండి అంతాను. అయ్యా! తమరిది యీ కారు కొత్తదాండీ?"

"అవును. కొత్తదేనండీ! మొన్నీ మధ్యనే మా మామగారు కొనిపెట్టారు."

"ఆయ—ఆయ- చాలా బాగుందండి. ఎరుపూ, తెలుపూ ఈ రంగులకలయిక చాలా హుందాగా చాలా అంగంగా చూడ ముచ్చటగా వుందండి. మా గుమాస్తాగారు దీన్ని అల్లంత దూరాన్న చూసీ చూడగానే అన్నారండి కల్నేత చీరలాగా వుందని."

"ఆఁహాఁ! అయితే మన రామ్మూర్తిగారు రసికులేనన్నమాట."

"ఆయ-ఆయ- యిప్పుడేముందండీ— పెద్దవారయిపోయారు— తమ వయసులో వుండగా చూడాలండీ- అబ్బో— ఆయనగారి—"

"సార్! గొర్రెల మందలు అడ్డంగా వస్తున్నాయ్. కాస్త స్లోగాపోనివ్వండిసార్!"

"వీళ్ళెవరయ్యా ఫూల్స్‌లాగున్నారు! కారు కడ్డంగా తోల్తారేమిటి రోడ్డు మీదకీ? అరే— అరే—"

"ఒరేయ్! మీ దుంపల్దెగా! కారుకడ్డంగా తోల్తారేమిరా? చచ్చిపోతాయిరా! అయ్యో-అయ్యో-శివ-శివాపడిపోయిందికారుకింద"

"అయ్యయ్యయ్యో! — పచ్చడయిపోయింది."

"యోయ్! యోయ్! కారాపండీ కారాపండీ! కారుకింద పడిపోయింది గొర్రీ— సచ్చిపోయింది. ఆపండీ— కారాపండీ— ఆపండీ!"

"సార్! వాళ్ళు. కర్రలెత్తుకుని వచ్చేస్తున్నారు. కారాపకండి సార్! పోనివ్వండి సార్?"

"ఛ— ఛ— అందేమిటి రామ్మూర్తిగారూ! పారిపోతామా? చచ్చిన గొర్రికి డబ్బులిచ్చేద్దాం—"

"అయ్యబాబోయ్— యిప్పుడు మన మాట వినరు సార్ వాళ్ళు? ఆ కర్రల్తో మమ్మల్నీ మిమ్మల్నీ చివరికీ సరి కొత్త కారునీ పిప్పి పిప్పికింద కొడతారు-సార్! తమకు తెలియదుసార్ వీళ్ళ గొడవ. ఆవద్దుసార్ కారు. పోనివ్వండి. వచ్చేస్తున్నారు సార్ వాళ్ళు. పోనివ్వండి!"

"ట్రాఫిక్కుని ఎటు డైవర్ట్ చేశారు?"

"యిటేసార్! యెడమవైపుకి దింపండి సార్. ఆఁ-ఆఁ- అంతేసార్! యింక యెక్కించెయ్యండి రోడ్డు."

"మా అందరి ప్రాణాలూ తమ చేతుల్లో వున్నాయయ్యగారూ! పోనివ్వండయ్యగారూ తొందరగా- అదిగో యింకా వెంటబడి పరుగెత్తుకుని వస్తూనే వున్నారయ్యగారూ వాళ్ళు. లాగించండయ్యా తొందరగా!"

"ప్చ్- వర్క్ చూద్దామంటే వీలు పడిందిగాదు."

"అవును సార్! పోనీ రేపుదయం చెయ్యండి సార్? యీ లోపులో మేము వాళ్ళకి నష్టపరిహారం చెల్లించి యేదోలాగా సర్దుబాటు చేసుకుంటాం సార్!"

"రేపు రావడానికి వీల్లేదులే సన్‌డేగదా మరోసారి వస్తాను. వర్క్ పూర్తయ్యే లోపల మీరుమాత్రం దగ్గరేవుండి జాగ్రత్తగా చూడండి."

"అలాగే సార్! తప్పకుండాను. మనమిప్పుడు బంగ్లాకి వెడదాం సార్! భోజనాలూ అవీ యేర్పాటు చేశాం సార్!"

"నో నో నో— యింకా యేదీ పన్నెండు కూడా కాలేదు. తాడేపల్లి గూడెం వెళ్ళి అక్కడ తీసుకుంటానునా లంచ్. మీ రయితే యీ బంగ్లా దగ్గర దిగేస్తారా?"

"ఆయ— ఆయ—"

"సరే అయితే దిగండి! సూపర్వైజరుగారూ! మీరు నాతో వస్తున్నారుగా?"

"యెస్ సార్!"

"అయ్యా! మేం దిగతామండీ! వందనాలు, సూపర్వైజరుగారూ వందనాలు— వందనాలు."

"నమస్కారం సార్! ఉంటాన్నే నింక."

"మంచిదిరామ్మూర్తీ. విష్ యు ఆల్ ది బెస్ట్."

"హమ్మయ్య! వదిలాడ్రా నాయనా మొగుడు. ఏడుకొండలవాడా! నమోనమః. నమోనమః."

"అయ్యా గుమాస్తాగారూ! యింతకీ ఆ గొర్రెల వాళ్ళు యిందాక మన బంగ్లాలో—"

"కనిపెట్టావులేగానీ యిప్పుడు వాళ్ల వస్తారూ. రాగానే చచ్చినదానికి డబ్బులిచ్చి మిగిలిన వాటిని క్వారీలారీ యెక్కించి సంతకందించు. లేకపోతే అయ్యిందే నీసని—"

"అమ్మమ్మ! వాళ్ళతోనా వేళాకోళం! అవన్నీ నేను చూసుకుంటాగాని గుమాస్తాగారూ ఆ కారు మన యింజనీరుగారిదేనని వాళ్ళకి యెలా తెలిసిందీ అని...."

"పెద్ద ధర్మసందేహమే వచ్చిందయ్యా! యే జన్మలోనో చేసుకున్న అదృష్టంమూలాన్న జేబుల్లో అయితే డబ్బు మూలుగుతోందిగానీ నీ బుర్రనిండా మాత్రం మట్టేనయ్యా! వెనకసీట్లో కూచుని నేను గోళ్ళు గిల్లుకుంటున్నాననుకున్నావా? యేర్పాటు ప్రకారం బయటికి చెయ్యి వూపాను. వాళ్ళు అందుకున్నారు- అంతే. కసాయివాడి చేతిలో చచ్చే గొర్రి కారుకింద చచ్చింది అదీ అదృష్టం!" ●